
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం 30 సెప్టెంబరు 2025

పెరిగిన గోదావరి ఉధృతి

- ఏటూరునాగారం, కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- వాజేడు వద్ద పెరిగిన ప్రవాహం
- సమ్మక్క సాగర్ బ్యారేజీకి భారీగా ఇన్‌ఫ్లో
- వెంకటాపురం- చర్ల రహదారిపై చేరిన వరద

6

హత్యాయత్నం కేసులో బీఆర్ఎస్ నేత అరెస్టు

పోలీస్‌స్టేషన్ ఎదుట పార్టీ శ్రేణుల నిరసన



మోగిన స్థానిక నగారా

ఎన్నికల షెడ్యూల్ విడుదల

- అక్టోబరు 9న నోటిఫికేషన్
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎలక్షన్లు
- మూడు విడతల్లో గ్రామ పంచాయతీలకు..

భూపాలపల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆయా స్థానాలకు రిజర్వేషన్లను ప్రకటించగా సోమవారం షెడ్యూల్ విడుదలైంది. దీంతో జిల్లా వ్యాప్తంగా రాజకీయ సందడి షురూ అయ్యింది. అక్టోబరు 9న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయనుండగా సోమవారం నుంచే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. భూపాలపల్లి జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను మూడు విడుతల్లో నిర్వహించనున్నారు. భూపాలపల్లి మినహా మిగతా ఐదు మండలాల కు మొదటి దశలో అక్టోబరు 23న పోలింగ్ జరగనుంది. రెండో విడతలో అక్టోబరు 27న భూపాలపల్లి మండలంతో పాటు మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న భూపాలపల్లి జిల్లాలోని ఐదు మండలాలు కాటారం, మహదేవపూర్, పలిమెల, మల్హర్, మహాముత్తారంలో ఎన్నికలను నిర్వహించనున్నారు. అక్టోబరు 31న, నవంబరు 4, 8 తేదీల్లో మూడు విడుతలుగా జిల్లాలోని 248 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగనున్నాయి. పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ జరిగిన రోజే ఫలితాలు వెలువరించనుండగా నవంబరు 11న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఫలితాలను వెల్లడిస్తారు.

ఏర్పాట్లలో నిమగ్నమైన యంత్రాంగం

మూడు దశల్లో నిర్వహించనున్న ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేసింది. పోలింగ్ సిబ్బందికి శిక్షణ, తదితర కార్యక్రమాలను ఇప్పటికే పూర్తి చేసింది. 248 గ్రామాల్లోని 2102 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలను వెల్లడించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 3,02,147 మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 1,47,388 మంది పురుషులు ఉండగా 1,54,744 మంది మహిళలు స్థానిక ప్రజాప్రతినిధులను ఎన్నుకోనున్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం మొత్తం 2,102 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి బ్యాలెట్ బాక్సులను 10 శాతం అదనంగా అందుబాటులో ఉంచారు.

అన్నదాత ఆగమాగం

- ఉప్పొంగిన గోదావరి నది, వాగులు
- భారీగా నీటమునిగిన పంటలు

6



భూపాలపల్లి పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మహిళలతో కలిసి కోలాటమాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు



కాళేశ్వరంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

గౌరీదేవికి ఘన వీడ్కోలు

- జిల్లాలో వైభవంగా సద్దుల బతుకమ్మ
- ఊరూరా సంబురాలు
- అర్ధరాత్రి వరకు ఆటపాటలు

భూపాలపల్లిటౌన్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గౌరీదేవికి మహిళలు ఘనమైన వీడ్కోలు పలికారు. జిల్లాలో సద్దుల బతుకమ్మను మహిళలు, యువతులు సోమవారం సంబురంగా జరుపుకున్నారు. ఉదయాన్నే లేచి కల్లాపి చల్లి, రకరకాల పూలతో బతుకమ్మను పేర్చారు. సాయంత్రం ఒక చోటికి చేరి ఆడిపాడారు. తొమ్మిది రోజుల పాటు ఎంతో నిష్టతో బతుకమ్మను నిర్వహించగా చివరి రోజు గౌరమ్మను తయారుచేసి సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. సోమవారం రాత్రి 12గంటల వరకు మహిళలు బతుకమ్మను ఆడారు. సద్దుల బతుకమ్మను మంగళవారం నిర్వహించాలని అధికారిక ప్రకటన వెలువడిన ప్పటికీ పలు చోట్ల సోమవారమే జరుపుకున్నారు. బతుమ్మ చివర తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మను జరుపుకోవాలనే ఆనవాయితీ (మిగతా 8వ పేజీలో)



సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

మహా సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు

మహదేవపూర్, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థాన అనుబంధ మహా సరస్వతి అమ్మవారి ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉప ప్రధాన అర్చకుడు ఫణకంటి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాసాలు చేసి చిన్నారులకు పలకలు, బలపాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్, అర్చకులు, వేద పండితులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మేడారం అభివృద్ధి పనులకు భూమిపూజ



మేడారం దేవస్థానంలో భూమి పూజ చేస్తున్న పూజారులు

తాడ్వాయి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క- సారలమ్మల దేవస్థానం అభివృద్ధి పనులకు పూజారులు సోమవారం భూమి పూజ చేశారు. ఈ క్రమంలో తల్లులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాస్టర్ ప్లాన్ రూపకల్పన పనులు మార్కింగ్ చేశారు. కార్యక్రమంలో ఆర్కిటెక్చర్ రాజశేఖర్, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీరస్వామి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అనుకూలంగా రిజర్వేషన్ల ఖరారు

బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జనగామ రూరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా, అశాస్త్రీయంగా రిజర్వేషన్లు ప్రకటించారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ ఆరోపించారు. ఈమేరకు బీజేపీ నాయకులు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం అందజేశారు. రమేశ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ 42శాతంను బీజేపీ స్వాగతిస్తోందని, కానీ రిజర్వేషన్లను సామాజిక ప్రాతిపదికన కాకుండా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉందని ఆరోపించారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాశ్‌రెడ్డి, నాయకులు అరుట్ల దశమంత్‌రెడ్డి, కేవీఎల్ఎన్‌రెడ్డి, ఉడుగుల రమేశ్, శశిధర్‌రెడ్డి, తోకల ఉమారాణి, భాగాల నవీన్‌రెడ్డి, పెద్దోజు జగదీశ్, శానబోయిన మహిపాల్, ఈర్ల నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత ఆగమాగం

● ఉప్పొంగిన గోదావరి నది, వాగులు ● భారీగా నీటమునిగిన పంటలు ● సుమారు 580ఎకరాల్లో నష్టం

మహదేవపూర్ రూరల్, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో అన్నదాతలు ఆగమాగమవుతున్నారు. పది లక్షల క్యూసెక్కులకు పైగా వరద ప్రవహిస్తుండటంతో గోదావరి తీరంలో ఉన్న పంట చేలు నీటమునుగుతున్నాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి గోదావరికి వరద పెరగడంతో సూరారం, బెగ్లూర్, అంబట్‌పల్లి, పెద్దంపేటతో పాటు శివార్లలో పంటల్లోకి వరద చేరింది. సుమారు 150 ఎకరాల్లో మిర్చి, 130 ఎకరాల్లో పత్తి, 50 ఎకరాల్లో వరి పంటలు నీట మునిగినట్లు రైతులు చెబుతున్నారు. పలిమెల మండలంలోనూ బ్యాక్‌వాటర్ ఎఫెక్ట్ భారీగానే ఉంది. పంకెన, పలిమెలతో పాటు లెంకలగడ్డ శివార్లలోనూ పంట చేలు, పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ఇక్కడ కూడా సుమారు 250 ఎకరాల వరకు నీట మునిగినట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం నుంచే పంటలు నీట మునగగా సాయంత్రానికీ తగ్గలేదు.

గోదావరి నిండుగా ప్రవహిస్తుండటంతో వాగులు సైతం కమ్మేశాయి. దీంతో నష్టం తీవ్రత పెరుగుతున్నట్లు రైతులు చెబుతున్నారు.



పలిమెల మండలంలో నీట మునిగిన మిరప చేనును చూపిస్తున్న రైతులు



మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి వద్ద వరద నీటితో మునిగిపోయిన పంటలు

గోదావరి నదికి వచ్చే క్రమంగా పెరుగుతుండటంతో బ్యాక్‌వాటర్ విస్తరించి మరిన్ని పంట చేలు, పొలాలు ముంపునకు గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాక్‌వాటర్ ఎఫెక్ట్‌తో పంటలు రోజంతా వరద నీటిలోనే మునిగి ఉండటంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. పత్తి పూత దశలో ఉండగా మిర్చి నాటిన వెంటనే ముంపునకు గురవడంతో భారీగా నష్టపోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుస వర్షాలతో ఇప్పటికే ఎర్రబారుతున్న పంటలు ఈ వరదతో పూర్తి నాశనమయ్యాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నష్ట పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య

ఏడాదిక్రితం కుమారుడి ఆత్మహత్యతో మనోవేదన

చిలుపూర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కుమారుడి ఆకస్మిక మరణాన్ని తట్టుకోలేక మనోవేదనకు గురైన ఓ వ్యక్తి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన జనగామ జిల్లా చిలుపూర్ మండలం రాజవరంలో సోమవారం జరిగింది. ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మోటం రాములు (50)కు భార్య ఎల్లమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. రాములు కూలీనాలీ చేయగా, కొద్దిరోజుల నుంచి ఖాళీగానే ఉంటున్నాడు. ఏడాది క్రితం పెద్ద కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పటినుంచి కుమారుడిని తలుచుకుంటూ మదన పడుతున్నాడు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. భార్య ఎల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

మోపెడ్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

● ఒకరికి తీవ్రగాయాలు

కాటారం, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): మోపెడ్‌ను ఆర్టీసీ ఢీకొట్టగా ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం శివారు జాతీయ రహదారిపై విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...

భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కాళేశ్వరానికి బయల్దేరింది. కాటారం మండలంలోని సబ్‌స్టేషన్ పల్లి గ్రామానికి చెందిన మాచర్ల మల్లేష్ ఇంటికి వెళ్తున్న క్రమంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న అతడి ఇంటి సమీపంలో రోడ్డు క్రాస్ చేస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో మల్లేష్ ఎగిరి రోడ్డుపై పడ్డాడు. అతడి ద్విచక్ర వాహనం బస్సు టైర్ కింద పడింది. ఈ ప్రమాదంలో మల్లేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. దీంతో అతడిని భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని అక్కడి వైద్యులు చెప్పడంతో వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లినట్టు గ్రామస్థులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సును పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

కేంద్ర బిందువుగా రేగొండ : ఎమ్మెల్యే గండ్ర



బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న గండ్ర

రేగొండ, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): రేగొండ మండలం భూపాలపల్లి నియోజకవర్గానికి కేంద్రంగా మారబోతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఎదురుగా రూ. 3 కోట్ల 70లక్షలతో చేపట్టనున్న బస్టాండ్ నిర్మాణానికి ఆయన సోమవారం భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ రేగొండలో నిర్మిస్తున్న బస్టాండు పరకాల, భూపాలపల్లి, ములుగు, చిట్యాల, టేకుమట్ల మండలాల ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ విజ్ఞన్‌రావు, పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎన్ఎస్ఆర్ సంపత్‌రావు, మండల అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో బీఆర్ఎస్ నేత అరెస్టు

పోలీస్‌స్టేషన్ ఎదుట పార్టీ శ్రేణుల నిరసన

కాటారం, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): హత్యాయత్నం కేసులో బీఆర్ఎస్ నాయకుడిని పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించిన సంఘటన భూపాలపల్లి జిల్లా కాటారం మండంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కాటారంలో గత ఏడాది ఓ రిసెప్షన్‌లో కాంగ్రెస్ కార్యకర్త మారగోని స్వామితో బీఆర్ఎస్ మండల ప్రస్తుత ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, కొండపర్తి రమేష్‌కు వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో స్వామిపై శ్రీనివాస్, రమేష్ దాడి చేశారు. బండరాయితో చంపడానికి ప్రయత్నించారు. దీంతో కేసు నమోదు కాగా విచారణ అనతరం ప్రధాని నిందితుడు బోడు శ్రీనివాస్‌ను అరెస్టు చేశామని ఎస్సై తెలిపారు. ఇదే కాకుండా శ్రీనివాస్‌పై గతంలోనూ పలు కేసులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.

అక్రమంగా అరెస్టు చేశారంటూ నిరసన

బీఆర్ఎస్ నాయకుడు జోడు శ్రీనివాస్‌ను పోలీసులు అక్రమంగా అర్ధరాత్రి అరెస్ట్ చేశారంటూ పలువురు బీఆర్ఎస్ నాయకులు సోమవారం పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. శ్రీనివాస్ అరెస్టు అప్రజాస్వామికమని నినదించారు. దీంతో ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు స్టేషన్ లోపలికి తరలించి కొద్దిసేపటికి విడుదల చేశారు.

పోలీ స్స్టేషన్ బయట బీఆర్ఎస్ నేతలు జక్కు రాకేష్, రామిళ్ల కిరణ్, మార్క రాము, శ్రావణ్, రాజబాబు మాట్లాడుతూ హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే కాంగ్రెస్ నేతలు ఓర్వలేక పోలీసుల ద్వారా తప్పుడు కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఎప్పుడో జరిగిన కేసులో అర్ధరాత్రి అదుపులోకి తీసుకుని కొట్టారని మండిపడ్డారు. నిందితుడు శ్రీనివాస్ భార్య రమ మాట్లాడుతూ ప్రెస్‌మీట్లలో అధికార పార్టీపై ఆరోపణలు చేసినందుకే తన భర్తను హైదరాబాద్ నుంచి వస్తుండగా సీఐ అరెస్టు చేసి తీసుకెళ్లారని విమర్శించారు. నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు వెంకటేశ్వరరావు, శ్రీలక్ష్మి, అశోక్, శ్రీశైలం, వెంకటస్వామి, సదువలి, రాజమౌళి, దుర్గారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు

పండక్కి ఊరికొస్తూ మహిళ మృత్యువాత

● ఆలేరులో రోడ్డు ప్రమాదం ● పల్లగుట్టలో విషాదం

చిలుపూర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగ కోసం స్వగ్రామానికి వస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో జనగామ జిల్లా చిలుపూర్ మండలం పల్లగుట్టకు చెందిన మహిళ మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సాదం కోమల(38) -రవి దంపతులు పదేళ్ల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాద్ కూలి పనులు చేసుకుంటున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. కాగా, సద్దుల బతుకమ్మ, దసరా పండుగ కోసం కోమల తన కుమారుడు సాంబరాజుతో కలిసి స్కూటీపై హైదరాబాద్ నుంచి బయలుదేరగా, ఆలేరు సమీపంలో వెనుక నుంచి బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీ నుంచి కిందపడ్డ కోమల తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. పండుగపూట కోమల మృతిచెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది.



కోమల (ఫైల్)

బతుకమ్మ పూలకు వెళ్లి యువకుడి మృతి

కన్నాయిగూడెం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పూల సేకరణకు చెరువు వద్దకు వెళ్లిన యువకుడు నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని చిట్యాల గొత్తికోయగూడెంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై ఇనిగాల వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన సోడి లక్ష్మణ్ (22) జీవనోపాధి కన్నాయిగూడెం మండలంలోని చిట్యాల గొత్తికోయ గూడెంలో నివాసం ఉంటున్నాడు. తన పెదనాన్న నారాయణ వద్ద ఉంటూ కూలి పనులు చేసుకుంటున్నాడు. ముప్పనపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు బతుకమ్మ పూలు తీసుకురమ్మని చెప్పడంతో చిట్యాల సమీపంలోని చెరువు వద్దకు తన స్నేహితుడు రాజుతో కలిసి లక్ష్మణ్ వెళ్లాడు. పూలు సేకరించే క్రమంలో ప్రమాదవశాత్తు లోతుకు వెళ్లి నీటి మునిగాడు. ఈత రాకపోవడంతో బయటకు రాలేకపోయాడు. గమనించిన రాజు గ్రామస్థులకు సమాచారం అందించాడు.

గ్రామస్థులు అక్కడికి వచ్చి చూడగా అప్పటికే లక్ష్మణ్ మృతి చెంది ఉన్నాడు. మృతుడి పెదనాన్న నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.



లక్ష్మణ్ మృతదేహం

హిందువులను సంఘటితం చేయడమే లక్ష్యం



రఘునాథపల్లిలో మాట్లాడుతున్న మోహనకృష్ణ

రఘునాథపల్లి, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): హిందువులను సంఘటితం తోపాటు చైతన్యవంతం చేయడమే విశ్వహిందూ పరిషత్ సంకల్పమని విశ్వహిందూ పరిషత్ జిల్లా నిర్వాహకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సనాతన, హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి దేవాలయాలను, గోవులను రక్షించుకుంటూ మత మార్పిడులను అరికట్టడానికి విశ్వహిందూ పరిషత్ అంకిత భావంతో పని చేస్తోందన్నారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లింగంపల్లి కిషన్‌రావు, కార్యదర్శిగా మరాటి జంపన్న, కార్యవర్గ సభ్యులుగా గాదె సత్యనారాయణ, కల్లెం మోహన్‌లాల్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, మండల ప్రముఖ్‌లు పడకంటి రవిందర్, అంబటి బాలరాజు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీకి భారీ వరద

● 11.37లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

● గేట్లన్నీ ఓపెన్..

10.10మీటర్ల ఎత్తులో ప్రవాహం

మహదేవపూర్ రూరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీకి వరద భారీగా పెరుగుతోంది. వారం రోజులుగా కురిసిన వర్షంతోపాటు ఎగువన కురుస్తున్న వర్షాలతో గోదావరి, ప్రాణహిత నదుల నుంచి భారీగా వరద నీరు తరలివస్తోంది. సోమవారం ఉదయం నుంచి క్రమంగా పెరుగుతూ వస్తున్న వరద సాయంత్రం వరకు ఉధృతమైంది. బ్యారేజీలోకి 11.37లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా గేట్లన్నీ ఎత్తి, అంతే నీటిని దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద గోదావరి 10.10 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. గోదావరి ఉధృతి పెరగడంతో వాగుల ద్వారా వచ్చే నీరు కమ్మేసి బ్యాక్‌వాటర్ భారీ గా పెరుగుతోంది.



ఏటూరునాగారంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి



వాజేడులోని గొల్లగూడెం వద్ద మిర్చి చేనులో నీట మునిగిన రేకుల షెడ్డు



కాళేశ్వరం పుష్కరఘాట్ మెట్లు దాటి ప్రవహిస్తున్న గోదావరి

పెరిగిన గోదావరి ఉధృతి

● ములుగు జిల్లా ఏటూరునాగారంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ ● వాజేడు వద్ద పెరిగిన ప్రవాహం

● సమ్మక్క సాగర్ బ్యారేజీకి భారీగా ఇన్‌ఫ్లో ● వెంకటాపురం- చర్ల రహదారిపై చేరిన వరద

ఏటూరునాగారం రూరల్/వాజేడు/మంగపేట/కన్నాయిగూడెం, సెప్టెంబరు29 (ఆంధ్రజ్యోతి) : ములుగు జిల్లాలో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లోంచి వరద భారీ స్థాయిలో చేరుతుండడంతో సోమవారం ప్రవాహం భారీగా పెరిగింది. దీంతో పలు ముంపు మండలాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. వాజేడు మండలంలో గోదావరి భారీగా పెరిగింది. దీంతో లోతట్టు ప్రాంతాలైన వాజేడు, గొల్లగూడెం, పూసూరు, చీకుపల్లి, పేరూరు, చంద్రుపట్ల, టేకులగూడెం జలమయం అయ్యాయి. పేరూరు వద్ద గోదావరి సాయంత్రం 6 గంటలకు 17.220 మీటర్ల నీటి మట్టానికి చేరుకుంది. టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో అంతర్రాష్ట్ర రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటాపురం మండలంలోని పాలెంవాగు ప్రాజెక్ట్ 124.90 మీటర్ల నీటి సా మర్థ్యం కాగా 4 గేట్లు ఎత్తి 1800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. మండలంలో గోదావరి పెరుగుతుండడంతో కొండాపూర్ వద్ద వెంకటాపురం-చర్ల ప్రధాన రహదారి పైకి భారీగా వరద నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

రెండో ప్రమాద హెచ్చరిక చేరువలో..

ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. పుష్కరఘాట్ వద్ద సోమవారం ఉదయం 14.980 మీటర్లకు చేరింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. గోదావరికి భారీగా వరద తాకిడి పెరగడంతో వేగంగా పెరిగి సాయంత్రానికి రెండో ప్రమాద హెచ్చరికకు చేరువైంది. అదేవిధంగా మంగపేట మండలం కమలాపురం ఇన్‌టేక్‌వెల్ వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇక్కడ 83.5 అడుగుల నీటిమట్టం నమోదైంది. కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీకి వరద తాకిడి భారీగా పెరిగింది. దీంతో 59 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. గోదావరి వద్ద ఇన్‌ఫ్లో 10,29,130 క్యూసెక్కుల ఉండగా గేట్లు ఎత్తి, దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

మహదేవపూర్ (ఆంధ్రజ్యోతి): మహదేవపూర్ మండలం త్రివేణి సంగమం వద్ద గోదావరి ఉధృత రూపం దాల్చింది. సోమవారం ఉదయం 13.170 మీటర్ల ఎత్తుతో ప్రవహిస్తోంది. దీంతో ఇప్పటికే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గోదావరి వరద ప్రవాహం రెండో ప్రమాద హెచ్చరికకు దగ్గరలో ఉంది. 13.460 మీటర్ల ఎత్తుతో ప్రవహిస్తే డేంజర్ లెవల్‌కు చేరుకున్నట్లేనని అధికారులు అంటున్నారు. పడవవాళ్లు, ప్రజలు, గొర్రెల కాపరులు, రైతులు గోదావరి తీరానికి అసలే వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.


హనుమకొండలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


వరంగల్ ఉర్సు గుట్ట రంగలీలా మైదానంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


హనుమకొండలో వాయినం ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు

సంబరంగా సద్దుల పండుగ

- ఉత్సాహంగా పాల్గొన్న మహిళా లోకం
- వెల్లువలా పూల జాతర
- సప్తవర్ణ శోభితమైన పద్మాక్షి ప్రాంగణం
- ఉమ్మడి జిల్లాలో జోరుగా సద్దుల సందడి


హనుమకొండ పద్మాక్షి ఆలయ ప్రాంగణంలో..


హనుమకొండలో


బతుకమ్మను నీటిలో వదులుతున్న మేయర్ సుధారాణి




వరంగల్‌లో బతుకమ్మను ఎత్తుకొని వస్తున్న మహిళలు


వరంగల్‌లో బతుకమ్మను వదులుతున్న యువతి

హనుమకొండ కల్చరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): తొమ్మిది రోజుల పాటు ఆట పాటలతో సాగిన బతుకమ్మల ప్రధాన ఘట్టమైన సద్దుల సందడితో ఉమ్మడి జిల్లా పులకరించి పోయింది. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు సంబురంగా జరుపుకున్నారు. పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా మహిళలంతా సమైక్యతను ప్రదర్శిస్తూ తటాకాల వద్దకు చేరుకొని ఆటపాటలతో సందడి చేస్తూ సద్దుల పర్వానికి శ్రీకారం చుట్టారు.



నగరంలోని హనుమకొండలో ప్రధానమైన పద్మాక్షి ఆలయ పరిసరాలకు సాయంత్రం 4 గంటల నుంచే మహిళలు బతుకమ్మలతో రావడం మొదలైంది. నగరంలోని బ్రాహ్మణవాడ, కుమార్‌పల్లి, కొత్తూరు, రాగన్న దర్వాజ, మచిలీబజార్, ఎక్సైజ్‌కాలనీ, రెవెన్యూ కాలనీ, కిషన్‌పురా తదితర అనేక ప్రాంతాల నుంచి మహిళలు జట్లు జట్లుగా పద్మాక్షి ప్రాంగణానికి 7 గంటల వరకుకూడా వస్తూ కనిపించారు. తీరొక్క పూలతో సందడి చేసిన బతుకమ్మలపై గౌరమ్మలను కొలువుదీర్చి అందంగా పేర్చిన బతుకమ్మలను చేబూని పద్మాక్షి ప్రాంగణానికి తరలివెళ్లారు. సద్దుల సంబరాల కోసం అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. పోలీసు యంత్రాంగం మహిళా పోలీసులను రంగంలోకి దింపి బందోబస్తు నిర్వహించారు. నగరపాలక సంస్థ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసింది.



అన్ని దారులు పద్మాక్షి వైపే

నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి వేలాదిగా మహిళలు పద్మాక్షి ప్రాంగణానికి తరలివచ్చారు. వరంగల్‌లోని పోతన ఆడిటోరియం, ప్రసిద్ధ భద్ర కాళి ఆలయ ప్రాంగణం, ఉర్సు కరీమాబాద్‌లోని రంగలీలా మైదానం, వరంగల్ కోట, కాజీపేటలోని వడ్డెపల్లి చెరువుకట్ట, కాశీబుగ్గలోని కోటి లింగాల దేవాలయం. కీర్తినగర్‌లోని కట్టమల్లయ్య ఆలయ ప్రాంగణం, సోమవారం నాటి సద్దుల బతుకమ్మ వేడుకలకు వేదికలుగా నిలిచాయి. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ పోతన నగర్‌లో, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి నీలిమా వడ్డెపల్లి, దేవాదాయ శాఖ ఏసీ రామాల సునీత భద్రకాళిలో, వినయ్‌భాస్కర్ సతీమణి రేవతి రడ్డెపల్లిలో బతుకమ్మలను ఆడారు. వీనితో పాటు అనేక మంది అధికారులు కూడా సంప్రదాయంగా నగరంలో జరిగిన సద్దుల వేడుకల్లో పాల్గొన్నారు.

వాయినాలు

సద్దుల బతుకమ్మలను తటాకంలో నిమజ్జనం చేసే ముందు 'తంగేడు పూవుల్ల చందమామ, మల్లెప్పుడొస్తావు చందమామ' అని పాడుకుంటూ మాయమ్మ లక్ష్మీ దేవి పోయిరావమ్మా అంటూ పిండితో చేసిన ప్రమిదలో నూనె పోసి వెలిగించిన జ్యోతులను నిమజ్జనానికి ముందు బతుకమ్మలపై అలంకరింపజేసి నిమజ్జనానికి తరలించారు. అలా నీటిలో తేలియాడే దీప కాంతులతో ఆ ప్రాంతమంతా ప్రత్యేక శోభను సంతరింపజేసుకుంది. బతుకమ్మలను అనేక మంది మహిళలు వాహనాలపై కూడా తరలించిన దృశ్యాలు కనిపించాయి. పద్మాక్షి మైదాన ప్రాంతమంతా మహిళల పాటలు వినిపించకుండా డీజే పాటల హోరు ప్రతిధ్వనించింది. బతుకమ్మలను నిమజ్జనం చేసే ముందు మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఇంటి వద్ద చేసిన పిండి వంటలను వాయినాలు ఇచ్చి పసుపు కుంకుమలను ముత్తైదువలకు ఇస్తూ సద్దులను పంచే దృశ్యాలు బతుకమ్మల సంస్కృతిని చాటాయి. అలాగే, ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్, వరంగల్, జనగామ, ములుగు, భూపాలపల్లి తదితర జిల్లా కేంద్రాలతోపాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లోనూ సద్దుల వేడుకలు సోమవారమే ఆడంబరంగా జరుపుకున్నారు. నగరంలోని అనేక అపార్ట్‌మెంట్‌లలో మహిళలు బతుకమ్మలను సందడిగా ఆడుకున్నారు.


జనగామ జిల్లా పాలకుర్తిలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి


జనగామ జిల్లా కేంద్రం బతుకమ్మ కుంట మైదానంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


భూపాలపల్లి పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రాలో బతుకమ్మ వేడుకలు


మహబూబాబాద్ జిల్లా మరిపెడలో బతుకమ్మను ఎత్తుకున్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్


మహబూబాబాద్ బతుకమ్మ విగ్రహం వద్ద ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు


వరంగల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు




వరంగల్‌లో బతుకమ్మతో యువతి..


వరంగల్‌లో బతుకమ్మతో వస్తున్న మహిళ


భూపాలపల్లి జిల్లా టేకుమట్లలో బతుకమ్మ వేడుకలు

జఫర్‌గడ్ ఎస్సై రాంచరణ్ సస్పెన్షన్

వరంగల్ క్రైం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి వెస్ట్‌జోన్‌లోని జఫర్‌గడ్ ఎస్సై రాంచరణ్‌ను సస్పెండ్ చేస్తూ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. అవినీతికి పాల్పడడంతో పాటు బాధితులకు సకాలంలో న్యాయం చేయకపోవడం, భూ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నాడని పలువురు బాధితులు సీపీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో విచారణ అనంతరం సస్పెండ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో సుబేదారి ఎస్సై రామారావును నియమించారు.

అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా అమృతరావు నియామకం



వరంగల్ లీగల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా (అసిస్టెంట్ గవర్న మెంట్ ప్లీడర్) రొడ్డ అమృతరావును నియమిస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఈ పదవిలో ఆయన మూడు సంవత్సరాలపాటు కొనసాగుతారని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఆయన వరంగల్ జిల్లా కోర్టులో గత 20 సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఆయన ఎంపికపట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

బతుకమ్మ సంబురాల్లో చిన్నారికి ఫిట్స్

వరంగల్ క్రైం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండ పద్మాక్షిగుట్ట వద్ద సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకల్లో 18 నెలల చిన్నారికి ఫిట్స్ వచ్చి పడిపోయింది. హనుమకొండ ఎస్సై కిషోర్ హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. కొత్తూరుజెండాకు చెందిన సింధుప్రియ తన ఇద్దరు పిల్లలతో సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైంది. అప్పటికే అనారోగ్యంతో ఉన్న అక్షిత 18 నెలల చిన్నారికి ఫిట్స్ వచ్చి స్పృహ తప్పడంతో అక్కడే ఉన్న ఎస్సై కిషోర్ చిన్నారిని తన భుజంపై వేసుకొని వస్తుండగా కానిస్టేబుల్ రమణాకర్ ద్విచక్రవాహనానికి దారి ఇచ్చేందుకు వేలాదిగా ఉన్న మహిళలను జరుపుకుంటూ ద్విచక్ర వాహనం ముందు హనుమకొండ బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో ఉన్న ఆంజనేయ దేవాలయం వరకు పరుగెత్తుకుంటూ వచ్చా డు. అక్కడే సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించగా వైద్యులు పరీక్షించి వైద్యం అందించారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉంది.


ఆస్పత్రిలో చిన్నారిని చేర్పించిన ఎస్సై కిషోర్

దుర్గామాత అలంకరణలో సద్దుల బతుకమ్మ

బయ్యారం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో దుర్గామాత ఆకారంలోని ఓ బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక కాకతీయ నగర్‌కు చెందిన మారం హైమావతి అనే మహిళా దుర్గామాత ఆకారంలో రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చింది. వినూత్నంగా ఆలోచించి శిరస్సుతో పాటు ఏడు చేతుల్లో ఏడు బతుకమ్మలను పేర్చారు. కాగా గాంధీ సెంటర్‌లోని వేడుక వద్దకు వచ్చిన దుర్గామాత ఆకారంలోని సద్దుల బతుకమ్మను చూసిన ప్రజలు, మహిళలుకు సాక్షాత్తు దుర్గామాతే వేడుకలకు వచ్చిందా.. అన్నట్లు చర్చించుకున్నారు. దీంతో పలువురు మహిళలు బతుకమ్మతో సెల్ఫీ తీసుకున్నారు.


బయ్యారంలో దుర్గామాత అలంకరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సద్దుల బతుకమ్మ

విధులు.. బాధ్యత



మానుకోట ఎన్టీఆర్ స్టేడియం బతుకమ్మ వేడుకల్లో ఓ మహిళా కానిస్టేబుల్ చిన్నారిని ఎత్తుకుని మరీ విధులు నిర్వహించింది. ఒకవైపు విధులు.. మరోవైపు చిన్నారి బాధ్యతలు చూస్తూ ఆదర్శ మహిళగా నిలిచింది.

- మహబూబాబాద్ ఎడ్యుకేషన్

6న మందకృష్ణకు సన్మానం

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): అక్టోబరు 6న కేయూలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగను సన్మానించనున్నట్లు కేయూ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పోడేటి శ్రీనివాస్, ఎన్.సుజాత తెలిపారు. ఈ మేరకు సోమవారం కేయూ గెస్ట్‌హౌస్‌లో ఎంఈఎఫ్ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్, సుజాతలు మాట్లాడారు. సమాజంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సాధించి అసమానతలను తొలగించేందుకు కృష్ణమాదిగ కృషి గొప్పదన్నారు. పద్మశ్రీ పురస్కారం లభించడం అణగారిన వర్గాలకుదక్కిన గౌరమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నేతలు రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్, మంద శ్యామ్, సుమన్, మహర్షి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన రైతు బిడ్డ

రఘునాథపల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రైతు బిడ్డ గ్రూప్-2లో సత్తాచాటింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామానికి రైతు మల్లారెడ్డి కూతురు కంసాని శ్రావణి (చెవిటి) గ్రూప్-2లో 185 ర్యాంక్ సాధించి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించింది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రావణి, గ్రూపు-2లో సత్తా చాటింది.



గ్రూపు-1లో సత్తా చాటిన అరుంధర్‌రావు



నర్మెట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): గ్రూపు-1 పరీక్షల్లో సత్తా చాటి గద్దల అరుంధర్ రావు ఎంపీడీవోగా ఉద్యోగ అర్హత సాధించాడు. నర్మెట మండలంలోని గండిరామవరం గ్రామానికి చెందిన అమృతరావు - కవిత న్యాయవాదుల దంపతుల పెద్ద కుమారుడు అరుంధర్ రావు హైదరాబాద్‌లోని నారాయణ స్కూల్‌లో పదో తరగతి, నారాయణ కాలేజ్‌లో ఇంటర్, శ్రీనగర్‌లో ఎన్ఐటీ చేశాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి వెళ్లకుండా యూపీఎస్సీకి ప్రిపేర్ అయ్యాడు. ఈ క్రమంలోనే గ్రూపు-1 పరీక్షను 2024 అక్టోబర్‌లో రాశాడు. తాజాగా వెలువడిన గ్రూపు-1 ఫలితాల్లో 664 ర్యాంక్ సాధించి ఎంపీడీవోగా అర్హత పొందాడు.

గ్రూపు-2లో మెరిసిన కావేరి



నర్మెట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గ్రూపు-2 ఫలితాల్లో నర్మెట మండలంలోని వెల్దండ గ్రామానికి చెందిన ఏలూరి కావేరి రాష్ట్ర స్థాయిలో 777 ర్యాంకు సాధించి ఎంపీవోగా ఎంపికైంది. ఏలూరి అంజిరెడ్డి సరితల పెద్ద కుమార్తె కావేరి గతంలో గ్రూపు-4లో సత్తాచాటి జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికైంది. జనగామలో విధులు నిర్వహిస్తూనే గ్రూప్స్‌కు ప్రిపేరు అవుతూవచ్చింది. గ్రూపు-3లో కూడా అర్హత సాధించింది. ఈక్రమంలోనే గ్రూపు-2 పరీక్ష కూడా రాసింది. తాజాగా విడుదలైన గ్రూపు-2 ఫలితాల్లో సత్తా చాటి ఎంపీవోగా ఎంపికైంది.

ఎక్సైజ్ ఎస్సైగా సిద్ధెంకి యువకుడు



జనగామ కల్చరల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జనగామ మండలం సిద్దెంకి గ్రామానికి చెందిన యువకుడు ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు. 28న విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో గ్రామానికి చెందిన సుంకరి నిర్మల-శ్రీనివాస్‌రెడ్డి దంపతుల కుమారుడు కేదారీశ్వర్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో 112వ ర్యాంకు సాధించి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు. ప్రస్తుతం జనగామలోని పౌరసరఫరాల శాఖలో పని చేస్తున్న ఆయన ఏడాది పాటు కష్టపడి చదివి గ్రూప్-2కు ఎంపికయ్యాడు.

డిప్యూటీ తహసీల్దార్‌గా శివ



పాలకుర్తి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఓ వైపు ఎస్సైగా విధులు నిర్వహిస్తూనే మరోవైపు శివ డిప్యూటీ తహసీల్దార్‌గా కూటికంటి శివ ఎంపికయ్యాడు. గ్రూపు 2లో 414 మార్కులతో 25 ర్యాంకు సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని తిర్మలగిరి గ్రామానికి చెందిన కూటికంటి వెంకన్న, లక్ష్మీ దంపతుల మొదటి సంతానమైన శివ డిగ్రీ చేయగా, 2019లో ఎస్సైగా ఉద్యోగం సాధించాడు. మంచిర్యాలలో తొలి పోస్టింగ్ సాధించగా ప్రస్తుతం మహబూబాబాద్ టౌన్ ఎస్సైగా శివ పని చేస్తున్నాడు. అంతకు ముందు 2017లో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో (ఎఫ్‌సీఐ) జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం, 2018లో ఆర్పీఎఫ్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఉద్యోగంచేస్తూనే గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యాడు. తండ్రి వెంకన్న వ్యవసాయం, తల్లి లక్ష్మీ గృహిణి.

ఇక స్థానిక సమరమే..

- మోగిన ఎన్నికల నగారా
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎలక్షన్లు
- గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో..



ములుగు, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల నగారా మోగింది. స్థానిక ఎన్నికల షెడ్యూల్ సోమవారం విడుదలైంది. ములుగు మునిసిపాలిటీ మినహా జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అక్టోబరు 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో అక్టోబరు 23, అక్టోబరు 27న జరగనున్నాయి. ఈ స్థానాలకు నవంబరు 11న ఫలితాలు రానున్నాయి. పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో అక్టోబరు 23, నవంబరు 4, నవంబరు 8న నిర్వహించనుండగా అదే రోజు ఫలితాలను వెల్లడిస్తారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ రెండు విడతల్లో అక్టోబరు 11, అక్టోబరు 15 వరకు కొనసాగనుంది. పంచాయతీ ఎన్నికలకు నామినేషన్లు అక్టోబరు 17 , అక్టోబరు 21, అక్టోబరు 25 కొనసాగుతాయి.

జిల్లాలోని పది మండలాల్లో 171 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 10 ఎంపీటీసీ, 83 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 2,29,159 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,10,838 మంది పురుషులు, 1,18,299 మంది మహిళలు, 22 మంది ఇతరులు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

జిల్లాలో రిజర్వేషన్లు ఇలా ...

జిల్లాలోని మంగపేట మినహా మిగిలిన తొమ్మిది మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలు ఇలా ఉన్నాయి.146 సర్పంచ్, 99 ఎస్టీ, 10 ఎస్సీ, 24 బీసీ, 13 అన్ రిజర్వ్‌డ్ స్థానాలున్నాయి. 1,290 వార్డులకు 572 ఎస్టీ, 80 ఎస్సీ, 203 బీసీ, 435 అన్‌రిజర్వ్‌డ్ వార్డులు ఉన్నాయి. సర్పంచ్ అభ్యర్థుల్లో 65 సీట్లు, వార్డు మెంబర్లలో 570 మహిళలకు రిజర్వ్ చేశారు. అలాగే 69 ఎంపీటీసీ స్థానాల్లో 22 ఎస్టీ, 6 ఎస్సీ, 22 బీసీ, 19 జనరల్ స్థానాలు ఉన్నాయి. వీటిలో 30 స్థానాలను మహిళలకు కేటాయిం చారు. జడ్పీటీసీ స్థానాలు 10 ఉండగా 4 బీసీలకు, 3 ఎస్టీలకు, 2 ఎస్సీలకు, ఒకటి జనరల్ కేటగిరీకి కేటాయించారు. ఇందులో 5 మంది మహిళలకు స్థానం కల్పించారు.

మంగపేటకు ఎన్నికలు లేనట్లే...

మంగపేటలోని 23 రెవెన్యూ గ్రామాలను షెడ్యూల్ ఏరియాగా గుర్తించాలని గిరిజనులు, నాన్ షెడ్యూల్ ఏరియాగా పరిగణించాలని గిరిజనేతరులు పట్టుబడుతున్నారు. ఈ వివాదం న్యాయస్థానాల్లో ఉండగా 2011 నుంచి మంగపేట మండలంలో స్థానిక సంస్థ ఎన్నికలు జరగడంలేదు. ఏజెన్సీ చట్టాలను అనుసరించి రిజర్వేషన్ అమలు చేయాలని గిరిజనులు, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని గిరిజనేతరులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడింది.

మండలాల వారీగా గణాంకాలు ఇలా..

మండలం	జీపీలు	వార్డులు	ఓటర్లు
వాజేడు	17	152	19,431
వెంకటాపురం	18	166	25,336
తాడ్వాయి	18	152	18,226
ములుగు	19	172	24,985
మంగపేట	25	230	39,369
జేడీ మల్లంపల్లి	10	90	13,507
కన్నాయిగూడెం	11	90	9,992
గోవిందరావుపేట	18	154	25,441
ఏటూరునాగారం	12	114	24,636
వెంకటాపూర్	23	200	28,236

సద్దుల బతుకమ్మకు సర్వం సిద్ధం



ములుగులో తోపుకుంట వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మునిసిపల్ కమిషనర్ సంపత్‌రెడ్డి

ములుగు టౌన్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సద్దుల బతుకమ్మ నిర్వహణకు సర్వం సిద్ధమైంది. ఆయా ప్రాంతాల్లోని వేద పండితుల, పెద్దల నిర్ణయం ప్రకారం ఈ వేడు కలు మంగళశారం జరుపుకోనున్నా రు. ఈ నేపథ్యంలో బతుకమ్మ ఆట స్థలాల వద్ద అధికారులు ఏర్పా ట్లు పూర్తి చేశారు. విద్యుద్దీపాలు, సౌండ్ సిస్టమ్‌ను సిద్ధం చేశారు. చెరువులు, వాగుల సమీపంలోని స్థలాల వద్ద తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లా అంతటా సందడే సందడి

జిల్లాలో సందడి నెలకొంది. సద్దుల బతుకమ్మ నేపథ్యంలో మార్కెట్లు కిటకిటల ాడుతున్నాయి. బతుకమ్మ కోసం తీరొక్క పూల కొనుగోలులో మహిళలు బిజీగా కనిపిం చారు. దసరా పండుగ సందర్భంగా కిరణా షాపులు, కంగన్ హాళ్ల వ్యాపారాలు సైతం జోరుగా సాగుతు న్నాయి. జనం నూతన వస్త్రాలు, పూలు, అలంక రణ సామగ్రి విరివిగా కొనుగోలు చేస్తున్నారు.

భారీగా పెరిగిన పూల ధరలు

సద్దుల బతుకమ్మ నేపథ్యంలో పలు రకాల పూల ధరలకు రెక్కలు వచ్చాయి. సాధారణ రోజుల్లో పూలను కిలో రూ. 50 నుంచి రూ. 80 వరకు విక్రయించేవారు. ప్రస్తుతం కిలో బంతిపూలను రూ. 150 నుంచి రూ.200, చామంతి పూలు రూ.300 నుంచి రూ. 400 వరకు విక్రయిస్తున్నారు.

భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలపడమే లక్ష్యం : ఆర్‌ఎస్‌ఎస్

వెంకటాపురం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలపడమే సంఘ్ లక్ష్యమని రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ వరంగల్ ఎలాగ్ ప్రచార ప్రముఖ్ మిట్టపల్లి వేణుగోపాల్ అన్నారు. మండ లంలోని వీరభద్రవరం గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడు తూ వంద సంవత్సరాలుగా సంఘ్ చేసిన తపస్సు కారణంగానే సమా జంలో సత్ఫలితాలు చూడగలుగుతున్నామని అన్నారు. దేశం అభివృది పథంలో నడవాలంటే సామాజిక, సామరస్యం, పర్యావరణ హితమైన జీవనం, కుటుంబ ప్రభధన్ స్వదేశీ స్వాధారిత జీవనం, పౌర నియమాలు తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొనగంటి శ్రీరామచంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు చేయూత

కాటారం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో హనుమాన్ సేవా సమితి అధ్యక్షుడు జంగ సమ్మయ్య సోమవారం దసరా పండుగ సందర్భంగా 50 మంది హమాలీలకు ఐదు క్వింటాళ్ల బియ్యం అందిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు దుర్గం తిరుపతి, ఆర్యవై శ్య సంఘం నేత అనంతుల రమేష్‌బాబు, మిల్లు యజమాని కొట్టె శంక రయ్య, హమాలీ సంఘం అధ్యక్షుడు లింగయ్య తదితరులు ఉన్నారు.

కార్మిక నేతకు నివాళులు

గణపురం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏఐటీయూసీ నాయకుడు విజేందర్‌కు ఆ సంఘం నాయకులు ప్రత్యేక నివాళులు అర్పించారు. ఏరియాలోని కేటీకే 8వ గని, కేటీకే 1, 6 వ గనులు, ఓపెన్‌కాస్టులు, వివిధ డిపార్ట్‌మెంట్లలో, సింగరేణి ఏరియా ఆస్పత్రిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, తాళ్ల పోశం, రవికుమార్, రాజ్‌కుమార్, ధనుంజయ,రాములు, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కర్మయోగి అభియాన్ ర్యాలీ

తాడ్వాయి, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడారంలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ర్యాలీని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సతీష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు, పలు సంఘాలు, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, పెసా మొబలైజర్స్ ఇందులో పాల్గొన్నారు. గ్రామాంలో తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మహాదీక్షను విజయవంతం చేయండి

వెంకటాపూర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అక్టోబరు 6న నిర్వహించే మహాదీక్షను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి చాతాళ్ల రమేష్ కోరారు. మండలంలోని లక్ష్మీదేవిపేటలో కార్యదర్శి కాడపాక శ్యామ్ అధ్యక్షతన వృద్ధులు, వికలాంగులు, చేయూత పింఛన్ దారులతో సోమ వారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకుముందు వృద్ధులు, వితంతువులు, వికలాం గుల కు రెట్టింపు పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి మరిచిందని విమర్శించారు. మహాదీక్షలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెద్దసంఖ్యలో పాల్గొనాలన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

తాడ్వాయి, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో రూ. 3,97,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు సోమవారం పంపి ణీ చేశారు. పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎం.డి.ముజఫ్ఫర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ యానాల సిద్ధిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు, పాక రాజేందర్, నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి, మెండు సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ



రేగొండలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వాజేడులో బతుకమ్మ ఆడుతున్న గ్రామస్థులు



ములుగులో బతుకమ్మ ఆడుతున్న మునిసిపల్ సిబ్బంది



కాటారంలో బతుకమ్మ ఆటపాటలు



మల్హర్ మండలం తాడిచర్లలో..



రామప్ప ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఏటూరునాగారంలో..



భూపాలపల్లిలో బతుమ్మను నిమజ్జనం చేస్తున్న మహిళలు



చిట్యాలలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



తాడ్వాయి మండలంలో..

గౌరీదేవికి ఘన వీడ్కోలు

(5వ పేజీ తరువాయి)

ఉందని, దీంతో సోమవారమే నిర్వహించుకున్నామని వారు తెలిపారు.

కోలాటమాడిన ఎమ్మెల్యే జీఎస్‌ఆర్

సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు పాల్గొన్నారు. భూపాలపల్లి పట్టణంలోని కాశీం పల్లి, జంగేడు, లక్ష్మీనగర్, అంబేద్కర్ క్రీడా మైదానం, జవహ ర్‌నగర్‌లో సందర్శించారు. మహిళలతో కొద్దిసేపు కోలాటమా డారు. పలు గ్రామాల్లో బతుకమ్మ ఆటపాటలకు స్టెప్పులేశారు.

చెరువులు, కుంటల్లో నిమజ్జనం

జిల్లాలోని పలు గ్రామాల్లో సమీపంలోని చెరువుల వద్ద బతుకమ్మను నిమజ్జనం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఈ మేరకు ఏర్పాట్లు చేశారు. విద్యుద్దీపాలను అమర్చారు. మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సిబ్బందిని ఏర్పాటు చేశారు. అలాగే భూపాలపల్లి పట్టణంలోని ఎర్రచెరువు ఎండి పోగా చిన్న కుంటను ఏర్పాటు చేసి మునిసిపాలిటీ సిబ్బంది ద్వారా బతుకమ్మను అక్కడ నిమజ్జనం చేయించారు. జిల్లా లోని గణపసముద్రం, కాళేశ్వరం గోదావరి వద్ద, కాటారం, మల్హర్ మండలాల్లోని మహిళలు మానేరు వాగులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలకు తావులేకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని ఆదేశించారు. హైదారాబాద్ నుంచి ఆమె సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్లతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలు, ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు దఫాలుగానూ సర్పంచి ఎన్నికలు మూడు దఫాలుగానూ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల పోస్టర్స్, వాల్ రైటింగ్‌లను తొలగించాలన్నారు. పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఎంసీసీ కోడ్ టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహ ణకు సరిపడా సిబ్బందిని నియమించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలను కల్పిం చడంతో పాటు పోలింగ్ కేంద్రాలకు మరమ్మతులు చేయాలన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మాడల్ కండక్ట్ కోడ్‌పై ఎంపీడీవోలు, తహసీల్దార్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కలెక్టర్లు చర్యలు చేపట్టాలని సూచించరాఉ. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మ, అదనపు కలెక్టర్లు అశో క్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్, నోడల్ అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

కుమారస్వామి సేవలు చిరస్మరణీయం

జయంతి వేడుకలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్



కుమారస్వామి జయంతి వేడుకలో జన్మదిన వేడుకలో కాంగ్రెస్ నేతలు

ములుగు రూరల్, సెప్టెంబరు 29(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు నల్లెల కుమార స్వామి సేవలు చిరస్మరణీయమని జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కొనియాడారు. దివంగత నల్లెల కుమారస్వామి జయంతి వేడుకలు ములుగులోని గాంధీ చౌక్ వద్ద సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ కేక్ కట్ చేశారు. నిత్యం ప్రజల పక్షాన ఉండి, వారి సమస్యల పరి ష్కారం కోసం పాటుపడిన నేత కుమార స్వామి అని స్మరించుకున్నారు. జిల్లా ప్రజల అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. జిల్లా సాధనలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, పార్టీ ములుగు మండల అధ్యక్షుడు చాంద్ పాషా, పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, నాయకులు ఇమ్మడి రాజు యాదవ్, పోడాల ఓంప్రకాశ్, ఒజ్జల కుమార్, బొంతల వేణు, కుమార స్వామి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.